క్లుప్తంగా

ప్రభుత్వ ఐటీఐలో మిగిలిన సీట్ల భర్తీ

చక్రాయపేట: ప్రభుత్వ ఐటీఐలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలని, 40 ఏళ్ల లోపు వయస్సు ఉండాలని తెలిపారు. ఈ నెల 19వ తేదీలోపు ఆన్‌లైన్‌లోగానీ, పది మార్కుల జాబితా, ఆధార్, ఫొటోతో వచ్చి కళాశాల వద్ద గానీ దరఖాస్తు చేయసుకోవాలని తెలిపారు.

లింగాల: లింగాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నాలుగో విడతగా మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ శాంతయ్య తెలిపారు. ఈ నెల 19వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భాగవత సప్తాహం

వీరపునాయునిపల్లె: సంగాలపల్లె గ్రామం వద్ద నిర్మించబోతున్న లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంఆవరణలో ఆరు రోజులుగా కొనసాగుతున్న భాగవత సప్తాహం శనివారం ముగియనుందని నిర్వాహకులు తెలిపారు. శ్రావణమాసం చివరి శనివారం రోజున గండి ఆజనేయస్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ ఉంటుందని, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

ముగిసిన మండలస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండలం హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ బాలబాలికల ఆటల పోటీలు రసవత్తరంగా సాగాయి. మండల ఎంఈవో శారద మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ, మనోధైర్యం పొందవచ్చునన్నారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిమకుంట్ల హెచ్‌ఎం రవిచంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు నూతన సచివాలయ భవనం ప్రారంభం

వీరపునాయునిపల్లె: మండలంలోని ఇందుకూరు పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లె వద్ద రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నట్లు మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, హాజరవుతారన్నారు. ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి

వేంపల్లి: ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కె.సంధ్యారాణి పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.విశ్వనాథ్‌రెడ్డి, డా.మధుసూధన్‌ల ఆధ్వర్యంలో ఇడుపులపాయ ఆర్‌కె వ్యాలీ, ట్రిబుల్ ఐటీ క్యాంపస్ నందు అంతరిక్ష అక్షరాస్యతపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీపడాలంటే ఆధునిక సమాజంలో టెక్నాలజీ ఎంతో అవసరం అన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

చెన్నూరు: రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి శ్రీదేవి తెలిపారు, చెన్నూరు మండల కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎర్రసాని మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే రైతులు పంటల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

సింహాద్రిపురం: సింహాద్రిపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన పంటలను రాష్ట్ర స్థాయి అధికారి సురేంద్రారెడ్డి, డీపీఎం వసంత కుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన రైతులకు మంచి దిగుబడితో పాటు చీడలు తగ్గి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్‌పీ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

12న మినీ జాబ్ మేళా

జమ్మలమడుగు రూరల్: ఈ నెల 12న జమ్మలమడుగు మండలం అంబవరం గ్రామం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. జాబ్‌మేళాకు పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరు కావచ్చన్నారు. వివరాలకు 90004 79991, 90636 23706 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రేషన్ దుకాణం పరిశీలన

బ్రహ్మంగారిమఠం: మండలంలోని మల్లేపల్లి ఎస్సీ కాలనీలో రేషన్ దుకాణాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాపరెడ్డి పరిశీలించారు. 49 ఆర్ కిలో చెక్కెర పాకెట్లు, బియ్యం తూకం వేయగా కిలోన్నర తక్కువ కనిపించడంతో నాగిపోగు పాపన్నపై కేసు నమోదు చేయాలని ఐద్యేలు విజిలెన్స్ డీటీ చంద్రశేఖర్‌కు సూచించారు. చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మల్లేపల్లి రేషన్ షాపు పరిధిలోని గ్రామాల నుంచి అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు..

ప్రజాదర్బార్‌లో ఎంపీ వైఎస్‌. అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి



ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలు వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి



మున్సిపల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న గనుల పరిశ్రమ నేతలు

ఎర్రగుంట్ల: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పల్లెలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని, ప్రజల వద్దే పాలన సాగుతోందని కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ... ఎంపీ, ఎమ్మెల్యేకు నీరాజనాలు...

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

అదినారాయణరెడ్డికి సవాల్ విసిరిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బీజేపీ నాయకుడు ఆదినారాయణరెడ్డికి జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సవాల్ విసిరారు. ...

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్: పులివెందుల మండల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. ...

పులివెందుల రూరల్: పులివెందుల పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ జగదీశ్వరరెడ్డి తెలిపారు. ...

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): ఈ నెల 4వతేదీన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా ... 5వేల నగదు, ధ్రువపత్రాలు అందజేశారు.

విద్యార్థిని అదృశ్యం



అదృశ్యమైన విద్యార్థిని ఈశ్వరి (ఫైల్‌ఫోటో)

వేంపల్లె: స్థానిక ... ఇంటర్ ... చదువుతున్న కుమార్తె ఈశ్వరి బుధవారం నుంచి కనిపించడం లేదని ... పోలీసులకు ఫిర్యాదు చేశారు. ... కేసు నమోదు చేశామన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీ.రవీంద్రనాథరెడ్డి

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు: రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆదర్శంగా నిలుస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ... పేర్కొన్నారు. ... 653 సమస్యలు ... రూ.5747 కోట్లతో ...

ప్రజాదరణ మాకే ఉంది

కమలాపురం: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడంతో తమను ప్రజలు ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ...

శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సాక్షి మీడియా గ్రూపు డైరెక్టర్ వై ఈశ్వరప్రసాద్‌రెడ్డి



విద్యార్థి యశ్వంత్‌కు నగదు అందజేస్తున్న సాక్షి మీడియా గ్రూపు డైరెక్టర్ వై.ఈశ్వరప్రసాద్‌రెడ్డి

ఎర్రగుంట్ల: ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సాక్షి మీడియా గ్రూపు డైరెక్టర్ వై.ఈశ్వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ... రూ.10116ను నగదు అందజేశారు. ...

తెదేపా నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ మనోహర్ రెడ్డి, వరప్రసాద్‌లు

పులివెందుల రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ... వైఎస్.మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ...

గృహ సారథులకు బీమా

పులివెందుల టౌన్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గృహ సారథులకు రూ.10 లక్షల బీమా ప్రకటించడంతో ...

36 పోలింగ్ స్టేషన్ల తనిఖీ

చెన్నూరు: మండలంలో పోలింగ్ స్టేషన్లను ... 68వ పోలింగ్ స్టేషన్ ... 65, 66వ పోలింగ్ స్టేషన్ ...

గంగమ్మ ఆలయ వార్షికోత్సవం



లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

లింగాల: లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో గంగమ్మ దేవత ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ...

అమ్మవారికి అలంకరణ

పులివెందుల టౌన్: శ్రావణమాసం నాలుగో శుక్రవారం ... అలంకరించారు. ...

సూట్ లేకుండా చీనీకాయల కొనుగోలు

పులివెందుల రూరల్: మార్కెట్ యార్డులో ఈ నెల 10వతేదీ నుంచి సూట్ లేకుండా చీనీ కాయలు కొనుగోలు చేస్తున్నట్లు మార్కెట్ యార్డు చైర్మన్ ... తెలిపారు. ...

రాజకీయ లబ్ధికే సనాతన ధర్మంపై విమర్శలు

ప్రొద్దుటూరు కల్చరల్ : రాజకీయ లబ్ధి పొందడానికే తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై విమర్శలు చేశారని ... ఉదయ నిధి స్టాలిన్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

నేత్రదానంతో అంధులకు చూపు



నేత్రదానంపై ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, తదితరులు

పులివెందుల టౌన్: ప్రతి విద్యార్థి నేత్రదానం చేసే అందుకు కంకణం కట్టుకోవాలని ... ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య అన్నారు. ... 9966509364, 7093204587 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ...

చదువుతోపాటు క్రీడలు ముఖ్యం



కబడ్డీ ఆడుతున్న బాలికలు

జమ్మలమడుగు: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమేనని ... 300మంది క్రీడాకారులు తమ ఆట నైపుణ్యాలను ప్రదర్శించారు. ...

విద్యతో అభివృద్ధి సాధ్యం



బహుమతుల ప్రదానం చేస్తున్న సుబ్బారెడ్డి

వల్లూరు: విద్యతో అభివృద్ధి సాధ్యమవుతుందని ... 57వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ...

పాఠశాలలో కనీస అవసరాలను తీరుస్తాం



కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న పి.కె.పాండా

వేముల: యురేనియం ప్రాజెక్టు పరిధిలోని పాఠశాలల్లో కనీస అవసరాలను తీరుస్తామని సీఎస్ఆర్ కమిటీ చైర్మన్ అండ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ యూసీఐఎల్ పి.కె.పాండా పేర్కొన్నారు. ...

మహిళలకు చేయూత



సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా పీడీ సురేష్ రెడ్డి

పులివెందుల రూరల్: ప్రతి మహిళకు సున్నావడ్డీ, ఆమ్మఒడి, జగనన్న తోడు పథకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేయూతనిస్తున్నారని మెప్మా పీడీ సురేష్‌రెడ్డి అన్నారు. ...